BOOK POST- PRINTED MATTER
Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు


ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in
Head Office : D.No. 3-178, 5th Lane, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040
RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 12 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 ఫిబ్రవరి 16-28 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




*(గతసంచిక తరువాయి.....)*

ప్రభువు నామమును ఘనపరుచు క్రైస్తవులందరు ఆశీర్వదించబడుదురు. వారిని బట్టి అనేకులు ప్రభువుని తెలుసుకొంటూ తమ జీవితాలను ప్రభువు కొరకు సమర్పించు కుంటున్నారు. అలా జీవన విధానము మార్చుకొన్న క్రైస్తవులు క్రీస్తుకు సాక్షులుగా లోకంలో ఉన్నారు. మనమును వారి యందున్న వారమై క్రీస్తునందున్నాము. మన బ్రతుకుకాలం క్రీస్తును గూర్చి సాక్ష్యమిస్తుందని మనం గుర్తెరిగి భయభక్తులతో జీవించాలి. అనేకులకు క్రీస్తు ప్రేమను పంచి, ఆయన మార్గంలోకి నడిపించాలి. క్రైస్తవుల లక్ష్యం అదే కావాలి. క్రీస్తు కొరకు ఆత్మలను సంపాదించని వారు క్రైస్తవులు కానేరరు. మన బతుకుకాలంలో ఎన్ని ఆత్మలను తన కొరకు సిద్ధపరచారని ప్రభువు ప్రశ్నిస్తే జవాబు మనదగ్గరుండాలి. ఎన్ని ఆస్తులు కూర్చావని ప్రభువు అడుగరు. ఎన్ని ఆత్మలు సంపాదించారని మాత్రమే అడుగుతారు జాగ్రత్త సుమా! అలా సంపాదించిన ఆత్మలను వాక్యంలో పెంచి లెక్క అప్పగించవలసిన వారే క్రైస్తవులు. మనకోసం దేవుడు వేసుకొన్న లెక్క, మన లెక్క సరిపోవాలి. ఏమాత్రం తక్కువగా లెక్క కనబడినా మనకు ఆయనిస్తానన్న పరలోకం దక్కదు. పరలోకం సంగతి తరువాత చూద్దాం. ముందు మన జీవితం హాయిగా ఉంటే చాలని ఈ లోకంలో అనుకొంటే అది క్రీస్తుకు వ్యతిరేకం. ఆయన సువార్త చేయుట వలన మనము ఈ లోకంలో ఆశీర్వాదాలు పొందుచున్నాము. అవి ఆయన సువార్త ప్రకటింపబడుటకు మనం ఇష్టంగా వాడాలి. ఇది క్రీస్తు మనయెడల చూపిన ఉచిత కృప మాత్రమే. మన బ్రతుకు కాలమంతా ఆ కృపను నిలబెట్టుకొనుచు, మన తరువాత తరము వారును నిలుబెట్టు కొనునట్లు వారిని కూడా క్రీస్తుకొరకు తీర్చిదిద్దాలి. అలాంటి క్రైస్తవ జీవితం గలవారి వలన ఆయన ప్రకటింపబడుటచే మాత్రమే ఆయన లోకానికి ఆశ్చర్యకరుడుగా కనబడతారన్నది నిర్వివాదాంశం. ఆయునను ఆశ్చర్యకరునిగా నిరూపించు అనేక సంఘటనలు

*2లో....*

## పెనుభూకంపం



__28 ఫిబ్రవరి :__ చిలీలో పెనుభూకంపం సంభవించింది. వేలాది భవనాలు నేల మట్టమయ్యాయి. మృతుల సంఖ్య భారీగానే ఉండొచ్చు. ప్రతి దేశం స్పందించి ఆదుకునేట్లు మన ప్రార్థనలలో గుర్తుంచుకోమనవి. అటువంటి పరిస్థితుల్లో చిన్న సాయమైనా వారికి పెద్దగానే కన్పడుతుంది.

*గత 50 సంవత్సరాల్లో ఇదే అతి పెద్ద భూకంపం.*

## ఆన్‌లైన్‌లో భూముల రిజిష్ట్రేషన్లు

__20, ఫిబ్రవరి :__ మార్చి ఒకటినుండి భూములు తదితర స్థిరాస్తులను ఏ ప్రాంతంలోనైనా రిజిస్ట్రేషన్ చేసుకొనే వీలును ప్రభుత్వం కల్పించనుంది. ముందుగా ఈ సౌలభ్యం హైదరాబాద్, రంగారెడ్డి, విశాఖ, గుంటూరు జిల్లాలు మరియు విజయవాడ తిరుపతి నగరాల్లో ప్రజలకు అందుబాటులోకొస్తుంది. తర్వాత రాష్ట్రమంతా విస్తరిస్తారు. ఇప్పటివరకు ఏ ప్రాంత భూమిని ఆ ప్రాంత రిజిస్ట్రార్ కార్యలయంలోనే రిజిష్ట్రరు చేసుకొంటున్నారు. ఇది అమలైతే ఏ ప్రాంత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోనున్న ఆస్థినైనా ఇతర ఏ ప్రాంత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దనైనా రిజిష్ట్రరు చేయించుకోవచ్చునని భోగట్టా. ఇది అమలైతే ప్రజలకు ఎంతో వెసులుబాటుగా ఉంటుందని భావించొచ్చు.

## రాష్ట్రం విడిపోతే తప్పేంటి?! : బొత్స



__28 ఫిబ్రవరి :__ రాష్ట్రం విడిపోతే మేలని తాననలేదన్నారు మంత్రి బొత్స సత్యనారాయణ. రాష్ట్రం విడిపోతే తప్పేంటని మాత్రమే అన్నానన్నారు. తన అభిప్రాయం అడిగినపుడు తానే విధంగా స్పందిస్తానో అన్నది మాత్రమే చెప్పానన్నారు. ఈ విషయంపై రేపటి నుండి ఎవరే విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## చర్చలకు రండి!

❑ నక్సల్స్‌కు రాష్ట్రపతి పిలుపు



__23, ఫిబ్రవరి :__ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ సందర్భంగా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. నక్సల్స్ సమస్యపై మాట్లాడుతూ నక్సల్స్ హింసవీడాలన్నారు. చర్చలకు రావాలని ప్రభుత్వం పిలిపిచ్చిందన్నారు. అలాగే ఉగ్రవాదం ఎలాంటిదైనా సహించేది లేదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థను పూర్తి స్థాయిలో ఆధునికీకరిస్తామని చెప్పారు.

## టూకీగా....!


- *ముస్లిం రిజర్వేషన్లపై ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైఖరికి భిన్నంగా కోర్టు తీర్పు ఇచ్చినందుకు విశ్వహిందూ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తొగాడియా సంతోషాన్ని వ్యక్తపరచారు.*
- *విద్యార్థులు యువకులు బలిదానాలు కారాదని రాష్ట్ర అసెంబ్లీ విజ్ఞప్తి చేసింది.*
- *గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ ప్రస్తావనే లేనందుకు బిజెపీ, సిపిఐ అసంతృప్తి వెలిబుచ్చారు.*
- *యువత రాజకీయల్లోకి వస్తేనే మార్పు వస్తుందని జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. అందుకోసం వచ్చే సాధారణ ఎన్నికల్లో సుమారు 50 వేల మంది యువనాయకత్వాన్ని తయారు చేయాలన్నదే పార్టీ లక్ష్యంగా చెప్పారు.*

## డబుల్ డెక్కర్ బోగీలు!

__23 ఫిబ్రవరి :__ దేశంలో అనేక ప్రాంతాల్లో ఇప్పటి వరకు డబుల్ డెక్కర్ బస్సులనే చూచాం. ఇకపై రైలు బోగీలు కూడా అలా దర్శనమివ్వనున్నాయి. రెండంతస్థుల బోగీలను ప్రయాణీకులకు అందుబాటులోకి తేవాలన్న కల రైల్వేశాఖామంత్రి మమతా బెనర్జీది. ఆమె కల త్వరలో సాకారం కానుంది. ప్రయాణికులకు మేలు చేకూర్చనుంది. రెండంతస్థుల బోగీలున్న రైలు ఎప్పటికల్లా పట్టాలెక్కనుందో మరి . ఇవి పట్టాలెక్కితే ప్రయాణికులకు ఊరట కల్గిస్తుంది. రద్దీ ఒకింత తగ్గొచ్చని రైల్వే వర్గాల భావన.

*క్రైస్తవనాడు క్యాలండర్లను మెచ్చుకొంటూ మమ్మల్ని అభినందిస్తున్న పాఠకులకు మా కృతజ్ఞతలు. క్యాలండర్లను మీకందించేందుకు కారకులైన కిరణ్ క్రిష్ణ రియల్ ఎస్టేట్స్ ఛైర్మన్ శ్రీయుతులు వి. కృష్ణ ప్రసాద్ గార్కి (హైద్రాబాద్, విశాఖపట్నం), లూక్ నర్సింగ్ విద్యాసంస్థల అధినేత ప్రీతం లూక్ గార్కి (విశాఖపట్నం), రెవ. డా. ఎం.ఎ.పాల్ గార్కి (క్రైస్ట్ చర్చ్ విశాఖపట్నం), రెవ. పిరిడి పాల్ గార్కి(డి.ఇ.ఎమ్. మినిస్ట్రీ విజయనగరం) మా హృదయపూర్వక కృతజ్ఞతలు -క్రైస్తవనాడు*

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటి పేజీ తరువాయి.....)*

బైబిలునందు కలవు. అవి మననోటి వెంట చెప్పబడి లోకులు నమ్మాలంటే ముందు మన జీవితం వారికి కొంతమట్టుకైనా ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఎప్పటికప్పుడు మన జీవితాలెలా ఉన్నాయో ఆలోచించుకొని తీర్చిదిద్దుకొను అవసరముంది. యేసుక్రీస్తును మనం ప్రకటించకపోయినను ఆయన లోకానికి ఆశ్చర్యకరుడే. ఆయన శకపురుషుడు. ప్రపంచ చరిత్రను క్రీస్తుశకము, క్రీస్తుకు పూర్వమని వ్రాయబడునట్లు చేసుకున్న ఆశ్చర్యకరుడాయన. ఇది లోకుల కన్నులకు ఆశ్చర్యం కల్గిస్తుందనుటకు ఎట్టి సందేహం లేదు. ఆశ్చర్యకరరీతిన ప్రపంచాన్ని తన శకంలో నడిపిస్తున్న ఆ ఆశ్చర్యకరున్ని గూర్చి మన బ్రతుకు కాలంలో సంపూర్ణంగా ప్రకటించేట్లు మనముండాలి. ఆయన శకాన్ని అనుసరించుట తప్ప ఈ ప్రపంచానికి వేరొక దారి లేదు. లోక చరిత్రను ఇంతగా ప్రభావితం చేసిన , చేస్తున్న ఆయన్ను ఇప్పటికీ ఆశ్చర్యకరుడు కాదంటారా? ఇంత వివరణ చదివిన మీకన్పించుటలేదా? ఆలోచించండి. ఐతే బైబిల్లో ఈ వాక్యం చదవండి.

**★ ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడవు నీవే. జనములలో నీ ప్రభావమును నీవు ప్రత్యక్షపరచు కొనియున్నావు.**

నేటికి సుమారు 2750 సం॥ల క్రితం అనగా క్రీస్తుకు పూర్వము సుమారు 750 సంవత్సరాలప్పుడు పలుకబడిన పై దేవుని మాట నేటి దినాలలో మన జీవితాలలో ఎంత ఖచ్చితంగా నెరవేరిందో మనకు తెలుసు. క్రీస్తు శకము ద్వారా ఆయన తన ప్రభావమును లోకానికి చాటారు. ప్రత్యక్షంగా మన కన్నులకు కనబడుతుంది. అటువంటి అధిక్యతను పొందుటకు ఆయన ఎటువంటి యుద్ధాలు, వ్యాపారాలు, మోసాలు చేయలేదు. కేవలం తండ్రియైన దేవున్ని ప్రేమించారు. దేవుని చిత్తాన్ని లోకాన జరిగించారు. దేవుని ఉన్నతత్వాన్ని తన జీవన శైలిలో చూపించారు. ఈ సంగతి బైబిలు చదువువారికి తెలిసిన సంగతే.

**★ సూర్యుడు నిలుచునంతకాలము చంద్రుడు నిలుచునంతకాలము తరములన్నిటను జనులు నీయందు భయభక్తులు కలిగియుందురు.**

వరము తండ్రియైన దేవాదిదేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును అనుసరించు వారిపై గల అపార ప్రేమను వ్యక్తపరచిన పై వాక్యాన్ని మీరు చదివి గ్రహించారని ఆశిస్తున్నా . ఆయన రాజ్యాన్ని గూర్చిన మరొక వచనం మనందరి ఆధ్యాత్మిక మేలుకోసం.....

**★ సముద్రము నుండి సముద్రము వరకు నది మొదలుకొని భూదిగంతముల వరకు అతడు రాజ్యము చేయును.**

ప్రభువైన యేసుక్రీస్తు రాజుగా స్థాపించబడిన రాజ్యములో క్రైస్తవులందరూ పాలివారే. అందరము ఆయన ప్రజలమై యున్నాము. ఆయనే మనందరికి రాజు. ఆయన రాజ్యము ప్రవచన సారము. ఆ రాజ్యములో నాటి నుండి నేటి వరకే గాక ఏనాటికైనా ఉన్న క్రైస్తవులందరూ ధన్యులే సుమా! ఆయన రాజ్యాన్ని గురించి దానియేలు గ్రంథమందు చెప్పబడిన ప్రవచనం

**★ పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించెను. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి (క్రైస్తవులకు) గాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగయుగముల పర్యంతము నిలుచును.**

పై దేవుని వాగ్దానము మన ప్రభువైన యేసుక్రీస్తు నోట పలుకబడింది. ఆయన నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, పరలోక సంబంధమైనదని చెప్పినట్లు బైబిల్లో మనం చూడగలం. మరణాన్ని జయించి క్రీస్తు (అభిషిక్తుని)గా లేచినప్పుడు ఆయన రాజ్యం స్థాపించబడింది. అది అనేక సంవత్సరాలకు ముందే పలుకబడిన ప్రవచనం నెరవేర్పుకు సాదృశ్యం. ఆ పరలోక రాజ్య వారసులే క్రైస్తవులని నేడు మనమెరుగుతున్నాం. అనేకులు ఎరుగునట్లు సువార్త ప్రకటిస్తున్నాం. అందుకు దేవునికి స్తోత్రం. ఆ రాజ్య వారసులుగా జీవిస్తూ మనపై రాజుగా ఉన్న ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి బైబిలునందు వ్రాయబడియున్న ఆయన చేసిన ఆశ్చర్య కార్యములను ప్రజలందరికిని వివరింపబద్ధులము. ఆ విధంగా క్రైస్తవ జీవితము ప్రేమతో కూడినదైతే ఈ క్రింది వచనాన్ని మన బ్రతుకు కాలంలోనే నెరవేర్చువారమై దేవుని కృపను పొందుతాము. కృపకు పాత్రులగుటకు ప్రయత్నిద్దాం!

**★ ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు, ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయ దేవుడవు. " నీవు సృజించిన అన్యజనులందరును" వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేయుదురు.**

పై వచనాన్ని మన బ్రతుకు కాలంలో నెరవేర్చాలని ఆశిద్దాము - ఆమెన్ (అట్లవును గాక)

**<u>లోకోక్తులు</u> : ※ మానవ జాతికి ఉత్తమోత్తమ ఉపాధ్యాయులెవరంటే మహనీయుల జీవిత చరిత్రలే. -ఫాలర్**

**※ సత్యమే నిన్ను నిర్దేశించే నిజమైన గురువు -కబీర్**

## కావలెను

**ప్రతి జిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.**

**ఫోన్స్ : 9490266640, 9346960601**

**క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.**


# భూలోక వింతలు




*ఈజిప్టు. చరిత్రలోనే అది ఒక వింత ప్రపంచం. నాటి నుండి నేటి వరకు నిరంతరం పరిశోధనలు జరుగుతున్న ప్రాంతం. ప్రపంచ చరిత్రలోనే అపురూప కట్టడాలు గల దేశం. దీనిపై జరుగుతున్న పరిశోధనల్లో అర్థమయ్యే విషయాలకన్నా, వాటిలోనుంచి తలెత్తుకొచ్చే ప్రశ్నలే అధికమన్నది నిర్వివాదాంశం. ఆ ప్రశ్నలకు సమాధానాలు దొరికేలోపే సరికొత్త ప్రశ్నలు ఉద్భవిస్తుంటాయి. ఇలా ఆ ప్రాంతంలో గల కట్టడాలను గూర్చి చెప్పుకుంటూపోతే దానికి అంతం లేదనిపిస్తుంటుంది. ఎందుకంటే ఆ ప్రాంతం నుంచే సర్వలోకులకు తండ్రియైన దేవుడు తను ఏర్పరుచుకున్న జనాంగాన్ని బానిసబ్రతుకులను నుండి విడిపించి కానానుకు నడిపించారని బైబిలు చెబుతుంది.*

*వివరాల్లోకెళ్తే.....*

అక్కడున్నఒక్కో పిరమిడ్ కు ఒక్కో గాథ. అక్కడ పాలించే రాజులను ఫరోస్ అని పిలుస్తారు. ఫరో రాజులు చనిపోయిన తరువాత వారు మరల బ్రతుకుతారని వారి నమ్మకం. కాబట్టి వారి శవాన్ని జాగ్రత్తగా బధ్రపరిచేవారు. అందుకోసం ఆ శవాన్ని సుగంధ ద్రవ్యాలు మరియు మరికొన్ని లేపనాలతో చుట్టేవారు. కొన్ని కోట్ల రూపాలయ విలువ చేసే ఆస్తిని దానితో కూడా పాతిపెట్టేవారట! అలా బధ్రపరిచే స్థలమే ఈ పిరమిడ్స్. ఇప్పటి వరకు అర్థంకానిదల్లా ఒకటే విషయం. వీటిని ఎలా కట్టారని. టెక్నాలజీ పరంగా ఇంత అభివృద్ధి లేని ఆ కాలంలో అంత ఎత్తైన వాటిని ఎలా కట్టారన్నదే అంతుచిక్కని ప్రశ్న. పిరమిడ్లు ఎన్నున్నా వాటిలో ముఖ్యమైనది ద గ్రేట్ పిరమిడ్‌గా చరిత్రకారుల భావన. పిరమిడ్లను గురించి మానవ జాతి ఎరిగినప్పటినుండి వాటిని గురించి అనేక చర్చలు జరుగుతున్నాయి. అంతే గాక వాటిలో ఏం ఉందోనని అనేకులు నాటి నుండి నేటి వరకు వెతుకుతూనే ఉన్నారు. శాస్త్రవేత్తలైతే అనేక ప్రయోగాలతో వినూత్న సంగతులను ఎప్పటికప్పుడు బయల్పరుస్తూనే ఉన్నారు. ఈ గ్రేట్ పిరమిడ్ ఈజిప్ట్ లోని గిజాలో ఉంది. దీనిని క్రీ.పూ. 3 వేల సంవత్సరాల క్రితం కట్టిందట! చాలా కాలం వరకు ప్రపంచంలోనే అతి ఎత్తైన కట్టడం ఈ పిరమిడ్డేనట. దీని ఎత్తు ఎంతో తెలుసా? 481 అడుగులు. ఇందులో 23 లక్షల రాతి దిమ్మెలు వాడారట. ఒక్కో రాతి బరువు రెండున్నర టన్నులట. ఈ రాళ్లు ఎటునుండి చూసిన మూడు అడుగులు ఉంటాయట. ఈ పిరమిడ్‌లో చిన్న



కాగితం ముక్క కూడా దూరలేని విధంగా నిర్మించారట. అంత బరువైన రాళ్లను ఎలా పైకి ఎక్కించారన్నదే ఇక్కడ అర్థంకాని విషయం. దీనిని కట్టడానికి 20 ఏళ్ళ కాలం పట్టిందట. ఈ రోజుల్లో నిర్మించుమంటే కూడా అంత కచ్చితంగా కట్టలేమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

**ALL WALL & FLOOR TILES**

SANITARY WARE



*#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16*

**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

**ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116**

అనేకమంది చందాదారుల, ప్రకటనకర్తల సౌలభ్యం కొరకు, వారి కోరికమేరకు క్రైస్తవనాడు ఆన్‌లైన్ అకౌంట్ నెంబరు ఈ దిగువ ఇవ్వబడింది.

**CHRISTAVANAADU**
*<u>Current Account No.</u>*
**Andhra Bank**
**13 96 111 00 00 00 52**
**Adarsh Nagar Branch, Visakha-530 040.**

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సహకరించగలరని కోరుతున్నాం. -క్రైస్తవనాడు

*మీ కుటుంబం తరుపున*

**సువార్త ప్రకటించాలనుందా?!**

**<u>రండి, సేవలో భాగస్తులై దేవుని ఆశీర్వాదాలు పొందుదాం!</u>**

అనేక ప్రాంతాల్లో క్రీస్తు సువార్తా పరిచర్య జరిగించుటకు ఎడిటర్‌ను సంప్రదించండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 12 16-28 ఫిబ్రవరి, 2010

★ ★ ★

# దండుకునేదింకెన్నాళ్లు?!

సేవంటూ మొదలెట్టినప్పటినుండీ దొరికినకాడికి దొరికినంత సొమ్ము దండుకుంటూ పబ్బం గడుపుకునే సేవకుల శాతం ఘణనీయంగానే కన్పడుతోంది. ప్రతీ వాడినీ పొగడుతూ ఎంతో కొంత రాబట్టు కొనేందుకే అట్టి సేవకులన్పించుకుంటున్న వారి ప్రయాస. ఇది క్రీస్తుసేవ చేయు నిజసేవకులకు వర్తించదు. నిజసేవకులెందరో కేవలం విశ్వాసం వలనే బ్రతుకుతున్నారనేది నిర్వివాదాంశం. సేవకులన్పించుకొంటూ దండుకొనేవారికి బైబిల్లోగల లేఖనాలయందు పట్టుండదు. వారు కేవలం బ్రతుకు వెళ్లదీసేందుకు మాత్రమే బైబిలును వాడుతారు. కాబట్టి వారిని బట్టే వారి పిల్లల బ్రతుకులూ అలానే ఉంటాయన్నది మనం లేఖనాన్ని బట్టి నమ్మొచ్చు. అటువంటి సేవకులెందరున్ననూ యేసుకి ఉపయోగం లేదు. వారు నోరు విప్పితే చాలు..... తమది దీనస్థితని, ఏమీ లేవన్న దౌర్భాగ్యపు పలుకులే పలుకుతారు. కానీ వీరిని గమనిస్తే సొంతిల్లులు, కార్లు, విలాసవంతమైన జీవితాలు ఇలా ఎదో ఒక రూపాన వీరి బ్రతుకులు 'లోకంలో' బాగానే ఉంటాయి. అయినా ఇంకా ఏదో సంపాదించేయాలని సేవలు చేయకున్నా.... సేవలు చేస్తున్నట్లు విజిటింగ్ కార్డులు, పాంప్లెట్‌లు, ఇంకా అనేకరకాల దోపిడీ చేసేందుకు దారులను వెతుక్కుంటుంటారు. అమాయక సేవకుల్ని, మిషనరీలను, క్రైస్తవ ధనవంతుల్ని దోచేస్తుంటారు. సొమ్ములు దండుకోవడానికి అసలు వీరికున్న అర్హతేంటి? అని చూస్తే సొమ్ముకు తగిన బిల్లు ఇచ్చేందుకు కూడా వీరికి అధికారం చట్టపరంగా ఉండదు. కేవలం మాటలగారడీతో అనేకుల్ని బురిడీ కొట్టిస్తుంటారు. పాఠకులూ.... మీకట్టివారు తారసపడితే తప్పక తెలియజేయండి. వారి బారినుండి అనేకుల్ని తప్పిద్దాం. ప్రభువు సేవలో తరిస్తున్న అనేక నిజ సేవకుల్ని క్రీస్తు పరిచర్యకు ఉపకరించే వారికి పరిచయం చేద్దాం. తద్వారా సేవకు సహకారులంగా ఉంటూ సేవను విస్తరింపజేద్దాం.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్,కొన్ని జనరల్ వార్తలు సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు.బైబిలుపై ప్రశ్నలున్నా లేక విమర్శ, సద్విమర్శలు చేసేందుకైనా ఉత్తరం వ్రాయండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 63

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.



– వై.ఎల్. రవిరాజు

*(గతసంచిక తరువాయి.....)*

మనమేదో మన అవసరాలకై పుట్టామనుకుంటే అది వెర్రితనమే అవుతుంది. దావీదు ఈ సంగతులను ఆలోచించారు కాబట్టే ఆయన దేవుని ప్రణాళిక ప్రకారం బ్రతకకపోతే ఏం జరుగుతుందోనని భయపడ్డారు. అలాగే తల్లి గర్భంలో దేవుడు ఆయన్ను పుట్టించడానికి ఇంత కార్యం చేసారా అని ఆశ్చర్యపోయారు. ఈ విషయాలు గ్రహించిన దావీదు వెంటనే దేవాది దేవునికి కృతజ్ఞతాస్తులు చెల్లించారు.......

**★ అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.**

దేవుడు ఆయన యెడల చేసిన కార్యములకు కృతజ్ఞతాపూర్వక మనస్సుతో కృతజ్ఞతాస్తుతులు చెల్లించారు. మరి దేవుడు మన యెడల చేసిన కార్యములకు ఎప్పుడైనా కృతజ్ఞతాస్తుతులు చెల్లించావా? ఒకసారి ఆలోచించుకుందాం! చెల్లిస్తే మంచిదే. అది మన ఇహలోక, పరలోక అభివృద్ధికి నాంది అవుతుంది. చెల్లించాలని తెలియనివారుంటే ఇకమీదైనా చెల్లించండి. ఎందుకంటే తెలియనంతవరకు దేవుడు చూసిచూడనట్లు విడిచిపెడతాడు. అదే మనకు తెలిసిన తరువాత చేయకపోతే మాత్రం దేవుడు అసలు ఊరుకోరు. మన ఈలోక ప్రయాణానంతరం ఆయన యెదుట నిలువబడే సమయంలో లెక్క అడుగుతారు సుమా! అలా అడిగే సమయంలో మనం తలదించుకొనే కన్నా దేవుడు మనపట్ల చేసిన మేలులకై కృతజ్ఞతలు చెల్లిస్తే దేవుని నుండి మరింత మేలు పొందుటకు ఆస్కారమేర్పడుతుంది. ఇలా చేయకే చాలా మంది క్రైస్తవులు తమకు రావాల్సిన ఫలాలను కూడా పొందలేకపోతున్నారన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే మన జీవితాల్లో దేవుడు తప్పని సరిగా మంచి కార్యాలే చేస్తారు. దేవుని కార్యాలు లేని క్రైస్తవ జీవితం ఉండదని మనకు తెలుసు. దేవుడు చేసిన మంచి కార్యాలనుబట్టి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలని తెలిసినా, అనేకులు ఆ కార్యాలు వారి జీవితంలో జరిగిన తరువాత కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట మరిచిపోతుంటారు. మన జీవితాలలో చేయవలసిన కార్యాలు దేవుడు చేయుట మరచితే?.. మన జీవితం ముందుకు సాగుతుందా ఒకసారి ఆలోచించక తప్పదు. దేవుని విషయంలో ఆలోచించ లేని జీవితాలు ఎన్నో ఉన్నాయనుటలో సందేహం లేదు. గ్రుడ్డిగా వారి పితరులు చేసినవి వారూ చేస్తుంటారే గాని ఎందుకు చేస్తున్నామని ఆలోచించరు. ఏ కార్యమైనా ఆలోచనలతోనే మొదలవుతుందని గుర్తెరగండి. మనల్ని ఏరూపంలో పుట్టించాలని దేవుడు ఆలోచించారో ఆ రూపానికి సాదృశ్యమే మన ఈ స్వరూపమన్నది గ్రహించాలి. దేవుని స్వారూప్యంతో పాటు ఆలోచించే మేధస్సు కూడా మానవునికే ఉంది. దేవునికోసం మనమాలోచిస్తే దేవుడు కచ్చితంగా మనజీవితాల్లో చేయాల్సిన కార్యాలు చేస్తారు. కార్యాలు మన జీవితాల్లో జరిగించిన దేవునికి కృతజ్ఞతలు చెల్లించుట మరువకండి. దావీదు అంతటి మహారాజే కృతజ్ఞతాస్తులు చెల్లించినప్పుడు మనమెంత. దేవుని దృష్టిలో రాజైనా, పేదైనా సమానమే. అందువల్ల ఆ కృతజ్ఞతలు కూడా ఎటువంటి మనస్సు కలిగి తనకు చెల్లిస్తున్నారో దేవుడు ఎరుగగలరు.

నరులు ముఖలక్షణాలను చూచెదరు. యెహోవా వాని హృదయాన్ని చూచెదరన్న దేవుని మాట తెలుసుకదా.అంతే గాక దేవుడు అంతరింద్రియాలను కూడా పరిశీలిస్తారు. అందుకే మన కృతజ్ఞత ఎల్లప్పుడు పరిపూర్ణమైనదై యుండాలి. ఆలోచించగలరు కదా! ఆలోచనలోనే ఉండక ఆచరించుట మొదలు పెట్టండి.

**★ నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి**

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

# ప్రాచీన యూరప్ నాగరికత అంతరించిపోవుటకు సునామీ కారణమంటున్న శాస్త్రవేత్తలు



**3,500** ఏళ్ల క్రితం గ్రీసులోని 'మినోవన్ నాగరికత' అకస్మాత్తుగా అంతరించిపోవటానికి సునామీ కారణమై ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో లభించిన ఆధారాల వల్ల ఈ అభిప్రాయం కలుగుతోందన్నారు. గ్రీసులో క్రెట్ అన్న ద్వీపంపై మినోవన్ నాగరికత అనేక వందల ఏళ్ల పాటు వర్ధిల్లింది. యూరప్‌లో ఇతర ప్రాంత ప్రజలు చాలా వెనకబడి ఉన్న రోజుల్లోనే మినోవన్లు భవనాలు, రహదారులు నిర్మించుకున్నారు. అలాంటి నాగరికత క్రీస్తుపూర్వం 1500 ప్రాంతంలో అకస్మాత్తుగా అంతరించిపోవటం పూరాతత్వ పరిశోధకులకు అంతుబట్టని చిక్కుముడిగా ఉండిపోయింది. అయితే తాజగా లభించిన మినోవన్ల నిర్మాణ సామాగ్రి, కళాకృతుల్లో సముద్ర అట్టడుగు ప్రాంతాల్లో ఉండే సూక్ష్మ జీవుల అవశేషాలు కనిపించటంతో శాస్త్రవేత్తలు వాటిపై పరిశోధనలు జరిపారు. దీనిద్వారా అప్పట్లో క్రెట్ ద్వీపానికి సమీపంలో ఉన్న ఒక అగ్నిపర్వతం పేలి సముద్రంలో అలజడి పుట్టి సునామీ వచ్చి ఉంటుందని, దాని ఫలితంగానే మినోవన్ నాగరికత తుడిచిపెట్టుకుపోయి ఉంటుందన్న అంచనాకు వచ్చారు. ప్రఖ్యాత గ్రీకు తత్వవేత్త ప్లేటో తన రచనల్లో అట్లాంటిక్ అన్న నగరరాజ్యం నీళ్లలో మునిగిపోయిందని పేర్కొన్నారు.ఆ అట్లాంటిసే మినోవన్ నాగరికత అయి అంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

★ సముద్రజలములను పిలిచి వాటిని భూమి మీద పొర్లి పారజేయువాడు ఆయనే

*గమనిక : సాంకేతిక కారణాలవలన ఫిబ్రవరి 1-15 క్రైస్తవనాడు కొన్ని పేపర్లలో అక్షర దోషాలు వచ్చాయి. గమనించి తదుపరి వాటిలో మార్పులు చేసాం. అసౌకర్యానికి చింతిస్తున్నాం. పాఠకులు గమనించి ఎప్పటివలే సహకరించగలరు.*

Rokkam Raju

SHARON SERVICES

(REPUTED CHRISTIAN)

DESIGNERS & PRINTERS

HYDERABAD

CALL : 9247859435, 9705211609

**Statement about ownership and other particulars about The News Paper**

FORM - IV

**CHRISTAVANAADU**

TELUGU FORTNIGHTLY

| | | |
|---|---|---|
| Place of Publication | : | Visakhapatnam |
| Periodicity of its Publication | : | Fortnightly |
| Printer's Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 3 -178, 5th Lane, Adarshnagar Old Dairyform (Po). Visakhapatnam -530 040 |
| Publisher's Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 3 -178, 5th Lane, Adarshnagar Old Dairyform (Po). Visakhapatnam -530 040 |
| Editors' Name | : | Yenuganti Kanaka Raju |
| Nationality | : | Indian |
| Address | : | 3 -178, 5th Lane, Adarshnagar Old Dairyform (Po). Visakhapatnam -530 040 |

I, **Yenuganti Kanaka Raju,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**March 2009** Sd/- **Yenuganti kanaka Raju**

# ముసుగు దొంగలున్నారు... జాగ్రత్త...!

ప్రియమైన పాఠకులకు విశ్వాసులకు, క్రీస్తు శిష్యులకు...!

*క్రైస్తవులన్న పేరున కొందరు రకరకాలు వేషాల ముసుగులో తిరుగుతున్నారని తెలుస్తోంది. ఆయా వేషాల ముసుగులెలా ఉంటాయో తెల్సుకోవాలని మీకన్పిస్తే ఇది తప్పక చదవాలి. చదివింది గ్రహించాలి. గ్రహించింది వెంటనే ఆచరణలో పెట్టగలగాలి. అపుడే మీరట్టి వేషగాళ్ల మోసాల బారిన పడరు. ఈ విషయంలో మాకు తెల్సింది, మేం విన్నది, మీ బోటి వారు కొందరు మాకు తెలిపినవి మరనేకులు తెల్సుకునేందుకే ఈ శీర్షిక. ఇక వివరాల్లోకెళ్దాం.....*

మీరు ఏదైనా ఓ కార్యక్రమం ప్రభువు పేరున చేయతలపెట్టారనుకోండి. దాని వివరాలను ఏదో రూపాన విన్న వేషధారులు క్రీస్తు వారన్న ముసుగు ధరించి మిమ్మల్ని పరిచయం చేసుకొంటారు. ఆ తర్వాత మిమ్మల్ని ఆకాశానికెత్తేస్తూ "అయ్యగారు! మీ పరిచర్య ఈ ఊరిలో ఇక్కడితో ఆగిపోకూడదు. ఆంధ్రా అంతటా, వీలైతే దేశమంతా విస్తరించాలండీ అంటు తెగ పొగడుతారు. అందుకోసం మేమున్నామని భరోసా ఇచ్చేస్తారు. ఈ రకమైన ముసుగుదొంగలు ఆంధ్రాలో 'పెద్దసిటీ' వారమని చెప్తారు. అక్కడ మాకనేక మందితో పరిచయాలున్నాయంటుంటారు. మీరు మా సిటీకి రండి. అక్కడంతా మేం చూసుకుంటాం. ఇక మీ పరిచర్య బహు విస్తారంగా ఫలిస్తుందంటారు. మీ పరిచర్య విస్తరిస్తున్న కొలదీ మమ్మల్ని మరచిపోకండి అని మిమ్మల్ని ఊహల్లో ముంచేస్తారు. ఆ మాటల గారడీలో పడిపోయారా? ఇక అంతేసంగతులు. ఆ తర్వాత మిమ్మల్ని ముగ్గులోకి దించుతారు. వారి వలలో పడిన తర్వాత నెమ్మనెమ్మదిగా మిమ్మల్ని వాడుకొనుట మొదలుపెడ్తారు. ఓనాడు మీకు ఫోన్ చేస్తారు లేదా కలుస్తారు. అయ్యగారు! 'పెద్దసిటీ'లో అందరికి తెలియజేసాం. అందరు బహుగా సంతోషించారు. తప్పక అలాంటి పరిచర్య ఈ సిటిలో ఉండాలంటున్నారు. కాబట్టి మీరు వచ్చి మమ్మల్ని కలవండి. తదుపరి కార్యక్రమాలతో ముందు కెళ్దాం అని మభ్యపెడతారీ 'ముసుగుదొంగలు'. మీకు వచ్చే వీలులేకుంటే మేమే వస్తామంటూ మరలా మీ దగ్గరకొస్తారు. మిమ్మల్ని బురిడీ కొట్టించడానికి ఎవరో పెద్దలతో మాట్లాడినట్లు పది ఫోన్లు చేసి హడావిడి చేస్తారు. ఆయా ఫోన్లలో దగ్గర తేదీని నిర్ణయించి మిమ్మల్ని మరింత వేగిర పరుస్తారు. అబ్బో! నా సేవ 'పెద్దసిటీ'కి ప్రాకుతోందే అన్న భ్రమలో మిమ్మల్ని ముంచి ఈ 'ముసుగు దొంగలు' తమ పబ్బం గడుపుకుంటారు. 'పెద్దసిటీ'లో అందరిని పిలిచేందుకు, వేదికకు, భోజనాల ఖర్చులకు అంటూ నానా రకాలుగా మీ ఇల్లు గుల్ల చేసేందుకు తమ మాటల గారడీని ఉపయోగిస్తారీ 'ముసుగుదొంగలు'. కాబట్టి మా విన్నపమొకటే! మీ పరిచర్య కరపత్రాలైనా, టి.వి. పరిచర్యైనా, పుస్తక పరిచర్యైనా లేక మరింకేదైనా అవొచ్చు గాక. దాన్ని ప్రభువుకు ఇష్టమైన రీతిన లేఖనాలను చదివి గ్రహిస్తూ వాటి ప్రకారం చేయండి. ఆ పరిచర్య దేవుని కిష్టమైతే దాన్ని అభివృద్ధి చేయువాడు దేవుడే. పరిచర్య విస్తరించి దేవుని ధిక్కరిస్తే నాశనం చేయువాడు కూడా దేవుడేనని గ్రహించండి. మన పరిచర్యలు విస్తరించేది పైన చెప్పబడిన 'ముసుగుదొంగల' వలన కాదు. కాబట్టి అందరు జాగ్రత్త పడండి. రకరకాల ముసుగులేసుకొని మిమ్మల్ని క్రీస్తుసేవ పేరున మోసం చేస్తూ తద్వారా తమ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తుంటారీ 'ముసుగు దొంగలు'. అని మరోసారి చెప్తున్నాం. కాబట్టి జాగ్రత్తపడండి. ప్రభువు కోసం పనిచేయండి. తగిన సమయమందు హెచ్చిస్తానని దేవుడే మనకు వాగ్దానం చేసారు. వాగ్దానాన్ని తప్పక నెరవేర్చే దేవుడాయన. మనల్ని హెచ్చించేది దేవుడే. ఈ 'ముసుగు దొంగలు' కారని మరీ మరీ చెప్తూ......

*– మీ ఎడిటర్*

**Shalom Leather Works &**

**SOUND SYSTEMS**

- COLLEGE BAGS
- SCHOOL BAGS
- TRAVEL BAGS
- LAPTOP BAGS
- CONFERENCE BAGS
- EXECUTIVE BAGS
- BIBLE COVER
- PASTOR BAGS
- COMPLIMENTARY BAGS

*WE MANUFACTURE ALL KINDS OF BAGS*

**M.TIMOTHY**,

*PLOT NO: 6 BEHIND SBH, P.M.PALEM, VSP -530041*

*PH:9885953227*

*(యేసు) ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. ప్రకటన 22:7*

ప్రభు మందిరము వారు నిర్వహించు

**యేసుక్రీస్తు రక్షణ సువార్త సభలు**

*తేదీలు :* **2010 మార్చి 29,30,31** సోమ, మంగళ, బుధవారములు

*స్థలం :* కళ్యాణ మండపం గ్రౌండ్స్ జానకయ్య పేట

*సమయం :* ప్రతిరోజు ఉ॥ 10 గం॥లకు, సా॥ 6:30 ని॥లకు

*వర్తమానికులు:* రెవ. కె. ప్రదీప్ కుమార్ గారు (సామర్లకోట) మరియు

రెవ. ఎ.డి. శిఖామణి గారు (జంగారెడ్డి గూడెం టి.వి. ప్రసంగికులు)

మార్చి 30 తేది ఉ॥ 10గం॥లకు **స్త్రీల రిట్రీట్**

దూర ప్రాంతముల నుండి వచ్చు వారికి భోజన వసతి కలదు

*అందరికీ ఆహ్వానం*

**స్నేహ మ్యారేజి బ్యూరో**



ఎస్.ఎఫ్.ఎ. 1-223, ఎస్.ఆర్.ఎమ్.టి. ఎదురుగా, ఆటోనగర్, బి.హెచ్.పి.వి., విశాఖపట్నం -12

email : satyanarayana.ndv@gmail.com



ఫోన్స్ : 9948810378 9493417868

## చాకిరేవు

-ఎడిటర్

# దేవుడే యజమాని

★ మీరు దేవునికిని, సిరికిని దాసులుగా ఉండనేరరు

ప్రభువునందు ప్రియులకు యేసుక్రీస్తు పలికిన మాటగా బైబిలునందున్న పై వచనాన్ని మనం గ్రహించుకుందాం. దేవునితో సమానులెవరైనా ఉన్నారా లేక ఉండగలరా ? అని అలోచిస్తే మనమైతే ఎవ్వరినీ ఆయనతో సమానులుగా చేయుటకు సాహసించలేము కాబట్టి లేరని, ఉండ బోరని ఖచ్చితంగా చెబుతాం. మరి యేసుక్రీస్తు ప్రభువే స్వయంగా దేవునితో సిరిని (ధనాన్ని ) సమానంగా చేసి మాట్లాడిన వచనాన్ని మీరు పైన చదివారు. సిరిని కూడా ఒక యజమానుడని ఆయన సంభోదించారు. మన బ్రతుకు కాలంలో మనకు ఇద్దరు యజమానులున్నారని ప్రభువు చెప్పుట వలన తెలిసింది. దాన్ని మనము కాదనలేము. ఇపుడు ఆలోచిద్దాం. మనం ఏ యజమానుని క్రింద ఉన్నామో? మన బ్రతుకు కాలంలో ఏ యజమానుని గూర్చి అధికంగా ఆలోచిస్తున్నామో? ఏ యజమాని మన జీవితాలను శాసిస్తున్నాడో సరిచూసుకోవాలి. ప్రొద్దున్న లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు మన ఆలోచనలు ఎవ్వరిచుట్టూ తిరుగుచున్నాయే మనకై మనం పరీక్షించుకుందాము! అలా పరీక్షించుకొని మన జీవితాలను దేవుడనే యజమాని వైపు త్రిప్పుకొనుట మేలు. దేవునికి అసాధ్యమైనది ఏమీ లేదని మనందరికి తెలిసిన సంగతే. అది మొదటి మూలపాఠాలలో ఒక వచనం. ఆయన తన కుమారుని ద్వారా లోకాన్ని రక్షించెను. తన బ్రతుకు కాలంలో యేసుక్రీస్తు దేవుని గొప్పతనం , శక్తిని , ప్రేమను , త్యాగాన్ని చూపించారు. దైవత్వము యొక్క " సర్వ పరిపూర్ణత " శరీరాకారముగా క్రీస్తునందు నివసించెనని వ్రాయబడిన వచన గొప్పదనాన్ని లోకానికి చాటి చూపారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. అందుకారణంచే లోకములో ఉన్న వాటన్నిటిని (శరీరాశ, నేత్రాశ, జీవపుడంబము) జయించి "జయశాలి"గా ప్రపంచాన్ని తన క్రీస్తు శకం ద్వారా పరిపాలిస్తున్నారు. కానీ ఆయనను నమ్మిన అనేకులు ఆ దేవునికి దాసులుగా ఉంటున్నారా ?లేక లోకాధికారానికి (సిరికి ) దాసులుగా ఉంటున్నారా? ఆలోచించుకొని సరిచేసుకోవాలి. ప్రభువైన యేసుక్రీస్తు లోకమును జయించియున్నానని పలికిన మాట మనందరి జీవితాలకు ఆదరణ కలిగించేది. నమ్మి ఆచరించవలసిన గొప్పమాట. లోకాన్ని జయించిన వానిని కలిగి యున్నామని చెప్పుకునే మనలో అనేకులు కలిగియున్నది ఎవరిని? దేవునినా ? సిరినా? ఆయన తన మూడున్నర సంవత్సరాల కాలంలో చేసిన దేవుని సువార్తాపరిచర్య యావత్తు ప్రపంచంలో విలసిల్లి ఈనాడు మనందరికీ తెలిసింది. ఆయనది ఎంత గొప్ప జీవితం? ఎంత గొప్ప త్యాగం? ఆలోచించాలందరూ. ఆయన దేవుని చిత్తాన్ని నెరవేర్చుట కొరకు తన జీవితాన్నే ధారబోసారు. అందులో ఎంత ప్రేముందో మీరు ఆలోచించాలన్నదే ఈ వ్యాస పరమార్థం. మరి మీ జీవితాలలో ప్రభువును తెలుసుకుని ఎన్నాళ్ళు అయింది. ఎన్నాళ్లు ఆయన్ను గూర్చి ఇతరులకు తెలియజేయకుండా ఉంటారు? ఆయనను గూర్చి, తండ్రియైన దేవుని గూర్చియు మరింకెప్పుడు తెలియజేస్తారు? అనేకులకు ఎప్పుడు ప్రకటిస్తారు? ఇవ్వన్నీ ఇప్పటికే మీరు చేస్తుంటే సంతోషం. అనేకుల జీవితాలల్లో ఎన్నో సంవత్సరాలు ఇప్పటికే గడిచిపోయుంటాయి. సువార్త (క్రీస్తు జనన, మరణ, పున:రుత్థానములు) తెలియని అనేకులకు ఇంకెప్పుడు ప్రకటిస్తారు. మూడున్నర సంవత్సరాలు ప్రభువు చేసిన సువార్త ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేసిందని నేను ఈనాడు మీకు చెప్పక్కర్లే! మరి ముఖ్యంగా మీ మీ జీవితాలలో ఎన్ని సంవత్సరాలు ప్రభువునందు గడిచాయో, మరెన్ని సంవత్సరాలు ఆయనను యజమానునిగా భావించి ప్రకటించకుండా మౌనంగా ఉన్నాయో మీకైమీరు ఆలోచించుకోండి. ఆయన సులువైన కాడిని ఎత్తుకొని మీ జీవితంలో ఎన్నాళ్లు పయనించారో పరిక్షించుకోండి. సిరి అనే యజమానుని కాడి బహు చెడ్డది సుమా ! ఎందరో దానిని ఆశ్రయించి తమ జీవితాలను తామే ఇహమందు నాశనం చేసుకొని పరలోకానికి వెళ్ళుటకు మార్గం లేకుండా చేసుకుంటున్నారు. క్రైస్తవులు (క్రీస్తును అనుసరించినవారు) అలా కారాదనే ఆ పరమ తండ్రి మనపై ప్రేమతో వ్రాయించిన లేఖనాలే మనకు సాక్ష్యం పలుకుతున్నాయి.దేవుని యొదుట మనం నిల్చున్నప్పుడు లేఖనాలు పలికే సాక్ష్యం మనందర్ని పరలోకం చేర్చేదిగా ఉండాలి. లేకపోతే ఆ లేఖనాలే మనకు వ్యతిరేకమై సాక్ష్యం పలుకుట వలన దైవచిత్తానికి వ్యతిరేకులమై నరకానికి త్రోయబడతాము. వాటి సాక్ష్యం అంతటి బలమైనదని గ్రహించుకుందాము. దేవుడు మన సాక్ష్యాలను లక్ష్యపెట్టరు. లేఖన సాక్ష్యాన్ని బట్టి మనం పరలోకం పొందేవిధంగా జీవించాలి. మనమే కాదు గాని సర్వలోకము మనచే ప్రకటింపబడు సువార్త వలన రక్షింబడునట్లు శ్రమిద్దాం. అటువంటి జీవితాలకు " దేవుడే యజమానుడై " సదాకాలము తోడైయుండి నడిపిస్తారన్నది ముమ్మాటికి నిజం.

# సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చిలో జోసఫ్ ప్రకాష్ సేవలు!

రెవ.జోసఫ్ ప్రకాష్ విజయనగరం సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చిలో కొన్నాళ్లుగా కాపరి ఉద్యోగం చేస్తున్నారు. ఈయన బోధల్లో కొన్ని సంఘానికి వ్యతిరేకంగా ఉంటున్నాయని విశ్వాసుల్లో అనేకులు అభిప్రాయ పడుతున్నారు. గతేడాది కానుకల పండగలో కూడా ఈయన బోధలు సంఘాన్ని బలపర్చేవిగా లేవని పెద్దల్లో కొందరు భావించారు. రెవ.జోసఫ్ ప్రకాష్ సంఘంలో చీలిక తెస్తారన్న భయంలో కూడా కొందరున్నట్లు భోగట్టా! రెవ. జోసఫ్ ప్రకాష్‌పై విశాఖ సిటీలోనే గాక అనేక ప్రాంతాల్లో రకరకాలుగా విన్పిస్తుంటాయి. వాటిని క్రైస్తవనాడు పాఠకుల దృష్టి తెచ్చేందుకు ప్రయత్నిస్తుంది. అందులో ఎటువంటి సందేహం పాఠకులకు ఉండక్కర్లేదు. ఇప్పటికే ఈ విషయంపై అనేకులు క్రైస్తవనాడును సంప్రదిస్తున్నారు. ఆయనను కలిసి ప్రతి విషయాన్ని చర్చిస్తాం. తద్వారా అనేకుల్లోనున్న అపోహాలు తొలగిపోతాయని మేము భావిస్తున్నాం. క్రైస్తవనాడు ఏం వ్రాసినా అందుకు ఆధారం బైబిలే! పాఠకులు ఈ విషయం గ్రహించి సహకరించగలరు.



### లోకోక్తి

అధ్యయనం చేయటమనేది జీవితాల గురించి తెలుసుకునేందుకే కాదు జీవితంలో మార్పు కోసం కూడా తోడ్పడుతుంది.

## EIGHT ISSUES IN THE FIRST LETTER TO THE CORINTHIANS

1 Corinthians 1:2

1. Paul's authority as an apostle had been challenged, so Paul defended his authority against the false teachers (chapters 2-4).
2. Paul rebuked the church for not disciplining the blatant sin of one of its members. Their laxness in dealing with sin could become a severe problem (chapter 5).
3. Paul explained that the believers should not take one another to the civil courts but should handle their disputes among themselves (6:1-8).
4. Paul's teaching about freedom in Christ had been changed to the point that some though that even fornication was allowable among believers. Paul corrected that error by explaining that freedon in Christ did not mean freedom to sin (6:9-20).
5. Paul answered the questions about marriage that the Corinthians has sent to him. Many new Christians were already married to unbelievers and did not know what to do . Other new Christians did not know whether or not they should marry. Paul gave forthright advice on the matter (chapter 7).
6. Paul answered questions about dealing with a world filled with idolatry. Surrounded by the pagan religious cults and immorality of Corinth, the new believers wondered about how to deal with the issue of eating food sacrificed to idols. Paul explained freedom in Christ yet also held them responsile to deal carefully with those among them with weak consciences in these matters (chapters 8-10).
7. Paul delineated matters of respect and order in whorship services. Male ands female roles needed to be understood in the context of this time period and culture (chapters 11-14).
8. Paul reminded the Corinthian believers of their wonderful faith in the resurrection of Jesus Christ because false teachers had come along denying it as truth. Paul defended the resurrection and explained that without it, their faith was worthless (chapter 15).

గమనిక : ఈ శీర్షికలో ఆర్టికల్స్ రెవ.షాలేమ్ ఇశ్రాయేలు ఇచ్చినవి

### లోకోక్తి

జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన మంత్రం. ఈ జీవితంలోని అన్ని ఆస్తులకంటే ఖ్యాతి గొప్పది. ఈ శరీరం నశించినా నిలిచేదదే. -సర్ జగదీష్ చంద్రబోస్

## కమలాలు


- కమలా పండు తొనలతో చర్మం మీద మృదువుగా రుద్దుకొని కాసేపాగి గోరు వెచ్చని నీటితో స్నానం చేస్తే బ్యాక్టీరియా మొత్తం నశిస్తుంది.
- ఈ పండులో బీటాకెరోటిన్ అత్యధికంగా ఉంటుంది.
- ఫోలిక్ యాసిడ్ శాతం కూడా ఎక్కువే కాబట్టి దీనిని ఎక్కువగా తీసుకుంటే మెదడు సమర్థవంతంగా పనిచేస్తుంది.
- ఇందులో ఉండే మెగ్నీషియమ్ గుండె పనితీరును మెరుగుపరుస్తుంది.
- కాల్షియం దంతాలు, ఎముకలను పటిష్టంగా ఉంచడానికి దోహదం చేస్తుంది.
- కమలా పండులోని ఫైబర్ శరీరంలోని కొవ్వుశాతాన్ని తగ్గిస్తుంది.

# 'గ్రేస్ విల్లా' ప్రవేశ మహోత్సవం

❑ ఆధునీకీకరించబడిన సీనియర్ పాస్టర్ కీ. శే. బి.జె.వి. ప్రసాద్ గృహం

❑ రెవ.డా. బి.డేవిడ్ కిరణ్ కుమార్ తనదైన శైలిలో చేసిన మార్పులు చూపర్లను ఆకట్టుకొన్నాయి.

*<u>ఫిబ్రవరి 26, అడ్డురోడు :</u>* రెవ. డా. బోడపాటి డేవిడ్ కిరణ్ కుమార్ గ్రేస్‌విల్లాను తన దైన శైలిలో నూతన పరిచారు. సీనియర్ పాస్టర్ కీ.శే. బి.జె.వి.ప్రసాద్ ఏకైక కుమారుడే రెవ.డా. బి. డేవిడ్ కిరణ్ కుమార్. 1982లో తన తండ్రిచే నిర్మించబడిన ఇంటిని మార్పులు చేసి ప్రారంభించారు. ఆయన ఉన్నత విద్యావంతుడైనా ఉన్నతోద్యోగంలో ఉన్నా దాన్ని విడిచి ప్రభు సేవకై తన్ను తాను సమర్పించుకున్నారు. ఆయన తండ్రివలే పరిసర ప్రాంత కాపర్లను విశ్వాసులను కలుపుకుపోతున్నారు. సేవకుల అవసరాలను గుర్తెరిగి పరిచర్యల్లో సహకరిస్తున్నారు. నాటి కార్యక్రమంలో రెవ. డా. నక్కా కృపారావు వాక్యాన్నందించారు. రెవ.డా. బి.డేవిడ్ కిరణ్ కుమార్ బంధువు మరియు క్రైస్ట్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ (తగరపువలస) అధినేతయైన పాస్టర్ ఎం. మోహనరావు కార్యక్రమాన్ని ఆద్యంతం నడిపించారు. వందన సమర్పణలో రెవ.డా. బి. డేవిడ్ కిరణ్ కుమార్ తన తండ్రియైన బి.జె.వి. ప్రసాద్ సమకాలీనులకు, తన తోటి సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కోసం తమ మినిస్ట్రీకోసం ప్రార్థించమని కోరారు.

















న్యూ విశాఖ మండల్స్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి

## శాంతి మహోత్సవములు

తేదీలు : 2010 మార్చి 9,10,11 (మంగళ, బుధ, గురువారములు)

స్థలం : అడ్డరోడ్, పోలీస్ స్టేషన్ ఎదుట

సమయం : ఉ|| 10 గం||లకు, సా|| 6 గం||లకు

ప్రసంగీకులు


రెవ.డా|| వి. రంగరాజు గారు

జి.టి.వి. అంతర్జాతీయ ప్రసంగీకులు
హిందూపురం, అనంతపురం జిల్లా

దూర ప్రాంతముల నుండి వచ్చిన వారికి భోజన వసతి కలదు



అందరికీ ఆహ్వానము



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# లేనివాటిని ఉన్నట్లుగా పిలుచు దేవుడు

-వైకెయార్

దేవుడు జరుగవలసినవి జరిగినట్లు చెప్పును. ఆయననుకున్నదేదీ జరుగకమానదు. మనం కూడా అలాగే అనుకోవాలని ఆయన ఉద్దేశం. అలాంటి నమ్మకం కలిగి జీవించువారు తప్పక అనుకున్నవన్నీ పొందుతారు. తను అనుకున్నవన్నీ నెరవేర్చుకొనుటకు దేవుడెలా శక్తిగలవాడో ఆయనను నమ్మిన వారును అలాంటివారే అయ్యుండాలన్నదే దేవుని చిత్తం. ఈ విషయమై బైబిలునందు గల వివరణాపూర్వక వాక్యభాగాంశాలను ధ్యానిద్దాం! దేవుడు జరగజోవువాటిని జరిగినట్లు చెప్పునని తెలుసుకోవాలనే దానియేలు గ్రంథం ఈ వాక్యం. వ్రాయబడింది.

★ **ఆ రాజులకాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించెను.**

పై వాక్యభాగములో చూస్తే అప్పటికి క్రీస్తు రాజ్యము స్థాపింపబడకపోయిననూ దేవుడు "స్థాపించెను" అని క్రీస్తురాజ్యాన్ని స్థాపించినట్లు వ్రాయించారు. దేవుడు తన సంకల్పాన్ని నెరవేర్చుకొను శక్తిమంతుడు కనుక ఆయనకు సాధ్యమే. దేవునికి ఆసాధ్యమైనదేదీ లేదని ఆస్తికుల నమ్మిక. బైబిలునందు దేవుని సంకల్పాలన్నీ అలాగే ఉంటా యని, అవి నెరవేరుతాయని తెలుసుకొనుట లేఖనాలను చదివి నమ్మినవారికి సుళువుగానే అర్థమౌతుంది. దేవుడు మనలను కూడా అలాగే ఉండమన్నాడని, ఉంటే మనసంకల్పాలను కూడా నెరవేర్చుకొనగలం.అందుకు సహకుడు దేవుడేనన్నది బైబిలు భరోసా. ఇందుకు లేఖనసాక్ష్యమేదైనా ఉందాని బైబిలును పరిశీలిద్దాం. పరిశీలిస్తే కనబడే కొన్ని వచనాలు ధ్యానించితే మనందరము ఆధ్యాత్మికంగా మేలుపొందే వారమవుతాము. ఆయన అనుగ్రహించు ఉచిత కృపకు పాత్రులమవుతాం! లేఖనాలలో ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాట మనందర్ని విశ్వాసంలో ఎదిగింపచేస్తూ ఫలింపజేస్తుంది. ఆయనిచ్చు ఫలాలను సంపూర్ణముగా పొందుటకు లేఖనాలను నేర్చుకొంటూ సాగిపోదాము.

★ **ప్రార్థనలో మేరేమి అడిగినను అవి పొందియున్నామని నమ్ముడి.**

*ప్రియమైన దేవుని పిల్లలారా!*

ప్రభువుని అడిగినవి పొందినట్లు ప్రార్థన చేస్తున్నారా? లేక పొందనట్లు ఇంకనూ అడిగినవే అడుగుచూ వాటికోసమే ప్రార్థించుచున్నారా? ఆలోచించండి. క్రైస్తవులు అడిగేవారిగా ఉండకుండా అడిగినవి పొందియున్నామని నమ్మేటంత విశ్వాసం గలవారైఉండాలి. అలాంటి క్రైస్తవులకు మాత్రమే విజయం లభిస్తుంది.ఎందుకంటే క్రీస్తులోకాన్ని జయించయున్నాను అని పలికినమాట మనందకు ఆదరణ కావాలి. ఆయన జయిస్తే ఆయనను అనుసరించు క్రైస్తవులు కూడా ఈ జీవనయానంలో జయిస్తున్నారని నమ్మాలి. విశ్వాసమంటే అదే సుమా! అప్పుడే ఆ విజయ ఫలాలు పొందగలమన్నది నిర్వివాదాంశం. ఆలోచించండి! తప్పక ప్రార్థనలో అడిగిన వాటిని పొందినట్లు భావించి, అవి ఇచ్చినందుకు దేవునికి యేసుక్రీస్తు ద్వారా కృతజ్ఞతలు చెప్పువారికి అపజయమే ఉండదు. కానీ మనలో అనేకులు అంతటి విశ్వాసాన్ని కనపర్చలేకపోవుచున్నది నిజం. అనేకులు తమ ప్రార్థలనయందు ఎల్లప్పుడు అనుగ్రహించమని మాత్రమే అడుగుచున్నారు. అందువలన అవి వారు పొందుటకు ఆలస్యం జరుగుతుందని గ్రహించుకోవాలి. దేవుడు ఎవరి ప్రార్థనైనా వినాలంటే ఆయన చిత్తం చొప్పున జరిగించాలి. ఆయన చిత్తం నెరవేర్చుట కొన్ని సమయాలలో మనకు వీలుపడకపోవచ్చు. అందును బట్టి ఆయన ఆశీర్వాదానికి మనం నోచుకోకపోవచ్చు. ప్రార్థనలయందు అడిగిన వాటిని పొందాలంటే అవి మనం పొందియున్నామని నమ్మాలి. నమ్మి అవి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. అటువంటప్పుడు ఆయనే మనలను బలపరచి, నడిపించి తన చిత్తాన్ని మనయందు జరిగించుకొన సమర్థుడు. మనకు ఆలోచన ఇచ్చి తన పనిని నెరవేర్చుకొనువాడు దేవుడే. మనం ఆయనను గూర్చి, ఆయన మనపై పెట్టిన బాధ్యతలను (పనిని) గూర్చి మాత్రమే ఆలోచిస్తే చాలు. మనం అంతటి సమర్థులమవుతాము. ఎందుకనగా మనం ఆయనను గూర్చి ఆలోచించి ఆయన పని చేస్తే, ఈ లోకంలో ఆయనే మన పని సక్రమంగా జరిగి తగిన ఫలాలు మనం పొందేందుకు సహకరిస్తారు. క్రైస్తవులందరు ఆవిధంగా ఆయన చిత్తాన్ని భూమిపై నెరవేర్చువారిగా ఉండాలని ఆశిద్దాం. దేవునికి భిన్నంగా ఉండి, ఆయన అప్పగించిన సువార్త చేయక, లేక సువార్త జరిగేందుకు తమ వంతుగా సహకరించక మీరు జీవిస్తే తీర్పులోనికి వస్తారు జాగ్రత్త సుమా! ఇందుకు సాక్షంగా గల వాక్యం.........

★ **అందరూ తమ స్వంతకార్యములనే చూచుకొనుచున్నారు. యేసుక్రీస్తు కార్యములను చూడరు.**


ప్రియులారా! ప్రభువైన యేసుక్రీస్తుకు కూడా కార్యాలు ఉన్నాయని, అవి నెరవేర్చుటకే మనందరమూ క్రైస్తవులుగా పిలువబడుతున్నామని గుర్తుంచుకోవాలి. ఎవరైనా మనలను మీరు క్రైస్తవులా అని ప్రశ్నించినపుడైన ఆయన పేరు మనకు పెట్టబడిందని గుర్తుంచుకోవాలి. ఆ పేరును మన జీవితంలో సార్థకత చేసుకోవాలంటే ఆయన మనకు అప్పగించిన పని చేయాలి.మన యాత్ర ముగియక ముందే సంపూర్తి చేయాలి. మన వంతుగా మన శరీరమందు వాటిని సంపూర్తి చేయాలన్నది గుర్తెరగాలి.

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ *ఒకటో తరగతి చదివే పిల్లలకు సైతం సుమారు 200 కంపెనీల 'లోగో'లను గుర్తుంచుకునేంత జ్ఞాపకశక్తి ఉంటుంది.*



❖ *జిరాఫీ గుండె రెండు అడుగుల పొడవు ఉంటుంది. బరువు సుమారు ఇరవైనాలుగు పౌండ్లు ఉంటుంది.*

❖ *ఆకాశంలో మెరిసే మెరుపు వెలుగు ఎంతుంటుందో ఎప్పుడైనా ఆలోచించారా? రెప్పపాటులో మెరిసి మాయమయ్యే ఆ వెలుగు వంద మిలియన్ ఓల్టుల విద్యుత్‌కు సమానం.*



❖ *పిల్లులు తియ్యని పదార్థాలను అంతగా ఇష్టపడవట!*



❖ *శరీరంలోని రక్త నాళాలను ఒకదానికొకటి కలుపుతూ పోతే అవి అరవై వేల మైళ్ల దూరం ఉంటాయి.*

❖ *కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసే వారికి గంటకు 130 కేలరీలు ఖర్చయిపోతాయి.*

❖ *అద్దంలో చూసుకున్నప్పుడు తమను తాము గుర్తుపట్టేది మనుష్యులు మాత్రమే కాదు. చింపాంజీలు కూడా అద్దంలో తమను గుర్తించుకోగలవు.*

❖ *అరవై ఏళ్లు పైబడిన వారిలో 75 శాతం మంది రుచిని గుర్తించటంలో విఫలమవుతున్నారని ఓ శాస్త్ర పరిశోధనలో వెల్లడయింది.*



❖ *వన్డే క్రికెట్ చరిత్రలో డబుల్ సెంచరీ సాధించిన ఏకైక క్రికెటర్ సచిన్ రమేష్ టెండూల్కర్. ఈ రికార్డ్ అభిమానులకే అంకితమని సచిన్ చెప్పారు. ఆయన బర్త్‌డే ఏప్రిల్ 24తేదిని వరల్డ్ క్రికెట్ డే గా ప్రకటించింది ఐసిసి బోర్డ్.*

❖ *దాదాపు అందరం ఒక పూట తిన్న ఆహారం జీర్ణం కాకముందే మళ్లీ ఇంకో రౌండ్ వేస్తాం. నిజానికి మనం తీసుకున్న ఆహారం పూర్తిగా జీర్ణం కావాలంటే పన్నెండు గంటల సమయం పడుతుంది.*



RNI APTEL / 2006 / 17980

★ వ్యర్థమైనవాటిని అనుసరించువాడు బుద్ధిలేని వాడు






# క్రైస్తవ లోకాన్ని ఆలోచనలో పడేసిన రెవ.డా.కె. డేవిడ్ రాజు మరణం?!

- ❑ కొడుకే హంతకుడు! విజయనగరం జిల్లా భోగాపురంలో స్మారక కూటమి.
- ❑ ఒక బావమరిదేమో ఈ లోకాన్ని వీడి ఏ లోకంలో ఉన్నాడో తెలియదు! మరో బావమరిదేమో ఈ లోకంలోనే ఎక్కడున్నాడో తెలియదు : రెవ. రెడ్డి యేసుపాదం
- ❑ వేదికపై విలపించిన కె. డేవిడ్ రాజు, కె.ఎ.పాల్‌ల తండ్రి బర్నబాస్, డేవిడ్ రాజు చిన్న కుమారుడు, రెడ్డి యేసుపాదం మరియు కుటుంబీకులు

*ఫిబ్రవరి 16, భోగాపురం, విజయనగరం జిల్లా :* వేదికపై ప్రసంగికులెందరో కె. డేవిడ్‌రాజుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొన్నారు. రెవ.డా. ఎం. ఎ.పాల్ ఆద్యంతం కూటమిని ఓ క్రమంలో నడిపారు. విశాఖ క్రైస్తవ ప్రముఖుల్లో కొందరు వేదికనలంకరించారు. శ్రీకాకుళంలో సేవచేస్తున్న గోడి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. వేదికపై కె. డేవిడ్ రాజు బావమరిది రెవ.డా. రెడ్డి ఏసుపాదం మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విశాఖ క్రైస్తవనాయకులను కోరితే అందరూ బిజీయే అన్నారని నొచ్చుకున్నారు. సేవలో అంత బిజీ ఏంటో వారికే తెలియాలన్నారు. తమ కుటుంబానికి దేవుడింత శాపమెందుకిచ్చారోనని తలస్తూ జరిగిన దానిని బట్టి కన్నీరు మున్నీరయ్యారు రెడ్డి ఏసుపాదం. కార్యక్రమానికి హైద్రాబాద్, విజయవాడల నుండి కొందరు హాజరయ్యారు. హైద్రాబాద్ నుండి, రొక్కం రాజు, విజయ వాడనుండి నానాజీ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. ఆఖరున అందరికీ భోజన సదుపాయాలు ఏర్పాటు చేసారు. హాజరైన కాపర్లు నానా విధాలుగా డేవిడ్ రాజు మరణాన్ని గురించి చర్చించుకున్నారు. కొందరైతే ఇప్పుడేడిస్తే ఏం లాభం? జీవించి ఉండగానే సేవ సక్రమంగా చేయుటలో ఏడిస్తే బాగుండన్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా చర్చించుకున్నారు. ఏదేమైనా కె. డేవిడ్‌రాజు విషయంలో అలా జరగకుంటే బాగుండనుకున్నవారూ లేకపోలేదు. ఏదైనా సరే దేవుని చిత్తమలా ఉంటే మనమేం చేయగలం అంటూ కొందరు నిట్టూర్పులు విడిచారు. పాల్గొన్న విశ్వాసుల్లో కొందరు విలపించారు.




వేదికపై విలపిస్తున్న రెవ.డా. కె.ఎ.పాల్ కుటుంబీకులు & ఇన్‌సెట్లో డేవిడ్ రాజు చిన్న కుమారుడు





వేదికపై విలపిస్తున్న రెవ.రెడ్డి యేసుపాదం




# రెవ. పిరిడిపాల్ ఆధ్వర్యంలో క్రౌన్ ఫైనాన్స్ మినిస్ట్రీస్ బైబిలు తరగతులు

*ఫిబ్రవరి 16 , విజయనగరం లంకపట్నం :* స్థానిక కాపరి గాబ్రియేల్ చర్చిలో రెవ.పిరిడిపాల్ ఆధ్వర్యంలో క్రౌన్ ఫైనాన్స్ మినిస్ట్రీస్ వారిచే బైబిలు తరగతులు జరిగాయి. విజయనగరం జిల్లా, పరిసర ప్రాంత కాపర్లు సుమారు 300 మంది పైనే ఈ తరగతులకు హాజరైయ్యారు. కాపర్లు బలపడి సేవ జరిపేందుకు అవసరమైన మెలకువలను బోధకులు బోధించారు. ఇటువంటి తరగతులు జరుగుతుంటే కాపర్లు మరింత బలపడతారని అనేకులు భావించారు



★ తన పొలము సేద్యము చేసికొనువానికి కడుపునిండ అన్నము కలుగును

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20